క్లుప్తంగా

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

రేగిడి: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత అని, ప్రతిఒక్కరూ చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలని రాజాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వప్న హైందవి అన్నారు. స్థానిక విశ్వసాయి మందిరంలో సత్యసాయిబాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ జయంతి సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె..మంచి మనసుతో జీవించాలని, ఆపదలో ఉన్న వారికి మనకు తోచినంత సాయం చేయాలని తెలిపారు. అనంతరం ఆమెను హైకోర్టు న్యాయవాది మామిడి వేణుగోపాలరావు సత్కరించారు.

వలంటీర్ల రాజీనామా



సంతకవిటి: రాజీనామా పత్రాలను చూపిస్తున్న మండాకురిటి వలంటీర్లు

రాజాం సిటీ: మండలంలోని ముద్దాడజోగివలస గ్రామానికి చెందిన ఆరుగురు వలంటీర్లు రాజీనామా చేశారని ఎంపీడీవో వి.శ్రీనివాసరావు తెలిపారు. వారంతా తమ రాజీనామా పత్రాలను సోమవారం తమ కార్యాలయంలో తమకు అందించారన్నారు.
సంతకవిటి: మండలంలోని మండాకురిటి సచివాలయం పరిధిలోని 27 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేసినట్లు ఎంపీడీవో జి.పైడితల్లి తెలిపారు.
తెర్లాం: మండలంలోని లోచర్ల గ్రామానికి చెందిన వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. అనంతరం వారంతా మాట్లాడుతూ తామంతా వ్యక్తిగత కారణాలతో, స్వచ్ఛందంగా రాజీనామా చేశామని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

వీడని పింఛన్ పాట్లు



తెర్లాంలోని బీసీ పాయింట్ వద్ద పింఛన్ డబ్బుల కోసం పడిగాపులు కాస్తున్న అవ్వాతాతలు

తెర్లాం: వైఎస్సార్ పింఛన్ కానుక పథకం ద్వారా పింఛన్లు పొందుతున్న అవ్వాతాతలకు ఆరో రోజు అయినా కష్టాలు వీడడం లేదు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో నెలలో మొదటి రోజునే వలంటీర్ల ద్వారా వేకువజామునే ఇంటి వద్దనే పింఛన్లు తీసుకున్న లబ్ధిదారులకు చంద్రబాబు పుణ్యమా అని కష్టాలు మొదలయ్యాయి. మండలంలోని 33 గ్రామ పంచాయతీల నుంచి పింఛన్‌దారులు గత ఆరు రోజులుగా పింఛన్ డబ్బులు తీసుకునేందుకు మండల కేంద్రమైన తెర్లాంలోని ఎస్‌బీఐ, ఏపీజీవీబీ, బీసీ పాయింట్ల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. మండుటెండలో పింఛన్‌దారులు పడుతున్న కష్టాలు చూసి, దీనంతటికీ చంద్రబాబే కారణమని ఆయన కారణంగానే వీళ్లకీ కష్టాలు అని ప్రజలు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. తమను ఇలా బ్యాంకుల చుట్టూ తిప్పి, బాధలకు గురిచేసిన చంద్రబాబుకు తగిన బుద్ధి చెబుతామని లబ్ధిదారులు అంటున్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి

చీపురుపల్లి: రక్తం కొరత కారణంగా అత్యవసర సమయాల్లో ఎంతో మంది ప్రాణాలు విడవాల్సి వస్తోందని, అందుకే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కో–ఆర్డినేటర్ బి.వి.గోవిందరాజులు కోరారు. పట్టణం లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌లో తొలిసారి సోమవారం రక్తదాన శిబిరం నిర్వ హించారు. శిబిరాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కె.ఆర్.డి.ప్రసాద్ ప్రారంభించారు. శిబిరంలో 24 మంది యువతీ, యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సూర్యరమ, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్లు రెడ్డి రమణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బొండపల్లి: మండలంలోని 52 పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ ఎస్.హరిహరరావు సోమవారం పరిశీలించారు. పోలింగ్ రోజు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులతో పాటు వీఆర్‌ఓలకు సూచించారు. విద్యుత్ సౌకర్యం, తాగునీరు కచ్చితంగా ఉండాలని, ఏమైనా సమస్యలు ఉంటే ఇప్పటి నుంచే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట మండల పరిషత్ కార్యాలయ ఏఓ డి.వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

యోగాతో అనారోగ్యం దూరం

బొండపల్లి: రోజూ యోగా చేయడం వల్ల అనారోగ్య సమస్యలు దూరం కావడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని పిరమిడ్ సేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ కళాధర్‌రెడ్డి అన్నారు. గొట్లాం గ్రామంలో నిర్మించిన పిరమిడ్ ధ్యానకేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉరుకులు, పరుగుల జీవితంలో చాలా మంది ఒత్తిడికి లోనవుతున్నారని, ఒత్తడిని అధిగమించేందుకు యోగా చేయాలని సూచించారు. పిరమిడ్ సేవాదళ్ రాష్ట్ర నాయకులు భీమనేని వంశీ కిరణ్, జిల్లా కన్వీనర్ వి.రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్



వంగర: మద్దివలసలో ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, పక్కనే ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్

వంగర: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమని, రానున్న ఎన్నికల్లోనూ మనమంతా ఆయనకు అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ కోరారు. మండలంలోని మద్దివలస, ఎం.సీతారాంపురం, శివ్వాం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన వారికి ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన వారు..ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమం కోరుతూ అనేకానేక పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. మనమంతా బాగుండాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీనే అధికారంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇవే పథకాలు కొనసాగాలంటే సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, మండల జేసీఎస్ కన్వీనర్ కిమిడి ఉమామహేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షురాలు మరిచర్ల విజయలక్ష్మి గంగారావు, సర్పంచ్‌లు గణేష్‌బెన్‌ర్జీ, కళావతి, వెంకటప్పలనాయుడు, సత్యంనాయుడు, భాస్కరరావు, సన్యాసినాయుడు, చిట్టిబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
రాజాం: మండలంలోని శ్యాంపురంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించి, రానున్న ఎన్నికల్లో మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాజాం రూరల్ అధ్యక్షుడు లావేటి రాజగోపాలనాయుడు, వైస్ ఎంపీపీలు యాలాల వెంకటేష్, నక్క వర్షిణి, పీఏసీఎస్ అధ్యక్షుడు వాకముల్ల చిన్నంనాయుడు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కోనారి అప్పారావు, జేసీఎస్ కన్వీనర్ కామోదుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి..



బొబ్బిలి: ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ వెళ్లి, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: సంక్షేమం అంటే వైఎస్సార్ సీపీ, వైఎస్సార్ సీపీ అంటే సంక్షేమం అనే రీతిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలన కొనసాగించారని, మనమంతా బాగుండాలంటే ఇదే సంక్షేమ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు కోరారు. సోమవారం స్థానిక పట్టణంలోని 17, 18వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యేకు అక్కడి ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలోని హామీల్లో 99 శాతానికి పైగా హామీలు నెరవేర్చిన గొప్ప నాయకుడు సీఎం జగన్ అని, కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ఆయన పథకాలు అందించిన తీరు దేశానికే ఆదర్శమన్నారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాల ద్వారా అన్నివర్గాల్లోని ప్రజలకు లబ్ధి జరిగిందన్నారు. ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా లేనిపోని ఆరోపణలతో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని, వాటిని మనమంతా తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రం, రాష్ట్రంలోని ప్రజలు మరింత బాగుండాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీనే అధికారంలోకి రావాలన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, ఎంపీగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ శంబంగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.
బాడంగి: మండలంలోని భీమవరం, ముగడ, గొల్లాది, గజరాయునివలస గ్రామాల్లో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. టీడీపీని నమ్మి మోసపోవద్దని, రానున్న ఎన్నికల్లోనూ మళ్లీ వైఎస్సార్ సీపీనే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి అనురాధ, జెడ్పీటీసీ పెద్దింటి రామారావు, ఎంపీపీ భోగి గౌరి, ఎంపీటీసీ వి.దివ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటమి భయం



మాట్లాడుతున్న కొండంపేట వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు

రాజాం: అటు రాష్ట్రంలోనూ, ఇటు రాజాంలోనూ టీడీపీ ఓడిపోతుందన్న భయంతో ఆ పార్టీ కార్యకర్తలు తప్పుడు ప్రచారాలు చేయడం ప్రారంభించారని స్థానిక పట్టణ పరిధిలోని కొండంపేటకు చెందిన వైఎస్సార్ సీపీ నేతలు సలాది తులసీరావు, సతీష్, వెంపల రాములు ఆరోపించారు. ఇదే విషయమై కొండంపేటలో విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించి, మాట్లాడారు. అన్నివర్గాల ప్రజలు వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో రాజాంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్‌కి భారీ మెజార్టీ రానుందన్నారు. ఈ విషయం తెలిసి ఓటర్లను మభ్యపెట్టేందుకు ఇదే కొండంపేటకు చెందిన టీడీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్‌లు పెడుతున్నారన్నారు. గ్రామంలో టీడీపీ కార్యకర్తలు ప్రచారం చేస్తుంటే విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి వారి ప్రచార సమయంలో గ్రామంలో విద్యుత్ సరఫరా ఉండడంతో పాటు వారు మాట్లాడుతున్నప్పుడు వారి వెనక ఇళ్లల్లో విద్యుత్ కాంతులు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ఓటర్లను తప్పుదోవ పట్టించేందుకు టీడీపీ కార్యకర్తలు ఎన్ని కుతంత్రాలు పన్నినా ప్రజలు నమ్మరన్నారు. ఇక్కడ డాక్టర్ తలే రాజేష్ గెలుపు ఎప్పుడో ఖాయమైపోయిందన్నారు.

నేడు రామభద్రపురంలో ఎమ్మెల్యే ప్రచారం

రామభద్రపురం: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు ఓ ప్రకటనలో సోమవారం తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు జన్నివలస, 5.30 గంటలకు తారాపురం, 6.30 గంటలకు కొట్టక్కి, 7.30 గంటలకు రొంపల్లి, 8.30 గంటలకు ఆరికతోట పంచాయతీలోని మధురగ్రామం జగన్నాథపురంలో ఎమ్మెల్యే ప్రచారం కొనసాగుతుందన్నారు. మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా ఈ కార్యక్రమానికి హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

రాజాం సిటీ: స్థానిక పాలకొండ రోడ్డులోని డోలపేట చెక్‌పోస్ట్ వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. వేసవి ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు తమ తండ్రి రెడ్డి అప్పలనాయుడు జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని పొనుగుటివలసకు చెందిన రెడ్డి రమేష్, సురేష్‌లు తెలిపారు. వేసవికాలం ముగిసేంత వరకు ఇక్కడి చలివేంద్రాన్ని కొనసాగిస్తామన్నారు. అలాగే బొబ్బిలి జంక్షన్ వద్ద మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు.

బేబీ నాయనకు ఓటమి ఖాయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బేబీ నాయనకు ఓటమి భయం పట్టుకున్నట్టుందని, ఆయన ఒక ఎమ్మెల్యే అభ్యర్థి అనే విషయం కూడా మర్చిపోయి అజ్ఞానిలా మాట్లాడుతున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు విమర్శించారు. సోమవారం స్థానిక గొల్లపల్లిలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విషయమై వైఎస్సార్ సీపీ నేతలపై బేబీ నాయన చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే ఖండించారు. తమ పార్టీ నేతలు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుంటున్న ఉద్యోగులను వారు ఓటు వేసిన ఫొటోలను తీసి, పంపాలని బెదిరిస్తున్నట్లు బేబీ నాయన అన్నారని, ఆయన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగే సమయంలో ఫోన్ల వాడకానికి అంతగా అనుమతి ఉండదని, ఒకవేళ అనుమతి ఉన్నా ఫొటోలు తీయడం అస్సలు కుదరదన్న విషయం ఆయనకు తెలీదా అని ప్రశ్నించారు. ఈ విషయాలేవీ తెలియకుండా ఆయన ఆ మాటలు ఆడడంతో ఆయన విజ్ఞానం ఎంతపాటిదో నియోజకవర్గ ప్రజలకు ఇట్టే అర్థమైపోయిందన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేసిన వారికి ఓటర్లే తగిన బుద్ధి చెబుతారని, ఈసారి ఆయన ఓటమి ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకుడు మావుడి శ్రీనివాసనాయుడు, వైఎస్సార్ సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు తూముల రామసుధీర్, బాడంగి జెడ్పీటీసీ పెద్దింటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



బొబ్బిలి: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీవో సాయిశ్రీ

బొబ్బిలి: స్థానిక పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి మున్సిపల్ హైస్కూల్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ రెండోరోజు సోమవారం ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గంలో మొత్తం 2085 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా, ఐదు పోలింగ్ కేంద్రాల్లో రెండు రోజుల్లో 1592 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. కొత్తగా ఎన్నికల విధులకు ఎంపికైన వారికి ఈ నెల 7, 8వ తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం కల్పిస్తామని ఆర్వో, ఆర్డీవో ఎ.సాయిశ్రీ తెలిపారు.
రాజాం సిటీ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో రెండోరోజు సోమవారం 775 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం 1743 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 1521 మంది తమ ఓటు వినియోగించుకున్నారని ఆర్వో ఎల్.జోసెఫ్ తెలిపారు. ఓటింగ్ సరళిని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్ పరిశీలించారు.

జోరుగా అభివృద్ధి పనులు



కందిశ గ్రామ ప్రధాన వీధిలో వేసిన సీసీ రోడ్డు

రేగిడి: మండలంలోని కందిశ, కోడిశ, చిన్నశిర్లాం, వెంకంపేట తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయి. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన నిధులతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో జరుగుతున్న పనులతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నిర్దేశిత కొలతల్లో పనిచేస్తే రోజుకు రూ.300



రేగిడి: సంకిలిలో ఉపాధి పనుల వద్ద వేతనదారులకు సూచనలిస్తున్న ఏపీవో హరనాథరావు

సంతకవిటి: నిర్దేశిత కొలతల ప్రకారం పనులు చేస్తే రోజుకు రూ.300 గిట్టుబాటు అయ్యే వేతనం లభిస్తుందని ఏపీవో ఆర్.హరనాథరావు తెలిపారు. మండలంలోని రంగారాయపురం, వాసుదేవపట్నం, కె.ఆర్.పురం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఏపీవో సోమవారం పరిశీలించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బ బారినపడకుండా చల్లగా ఉన్న సమయంలో రోజుకు రెండు పూటలా పనులు చేసుకోవాలని వేతనదారులకు తెలిపారు. పని ప్రదేశంలో చలువ పందెళ్లు వేసుకోవాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.
రేగిడి: మండలంలోని సంకిలి, చిన్నయ్యపేట, బొద్దవలస గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీవో ఎస్.హరనాథరావు సోమవారం పరిశీలించారు. కనీస వేతనం లభించాలంటే కొలతల ప్రకారం సక్రమంగా పనులు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్‌లు కూడా పనులకు వచ్చిన వారికే మస్తర్లు వేయాలని సూచించారు.

ఎన్నికల జోరు.. ప్రచార హోరు!

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ వైఎస్సార్ సీపీ నేతలు ప్రచారంలో జోరు పెంచారు. సోమవారం జరిగిన ప్రచారంలో ఇంటింటికీ వెళ్లిన నాయకులు ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే అందరూ ఓటు వేసి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గ్రామగ్రామాన ప్రచారంలో పాల్గొంటున్న పార్టీ నేతలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండడం విశేషం.

–సాక్షి నెట్‌వర్క్.



రాజాం సిటీ: రాజాం బాబానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



రాజాం: శ్యాంపురంలో ఫ్యాన్ గుర్తుకు ఎలా ఓటేయాలో వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్



బొబ్బిలి పట్టణంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి సతీమణి చిన్నమ్మలు తదితరులు



రామభద్రపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు, తదితరులు



తెర్లాం: విజయరాంపురం(బూరిపేట)లో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేస్తున్న సర్పంచ్ మధుసూదనరావు



రాజాం: పొగిరిలో ఇంటింటికీ వెళ్లి, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న రాజాం మండల జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరావు



రాజాం: అంతకాపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ చిన్నంనాయుడు



సంతకవిటి: హొంజరాంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్మోహనరావు



రామభద్రపురంలోని గాయత్రి గార్మెంట్స్‌లో బట్టలు కుడుతున్న వారి వద్దకు వెళ్లి, వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరుతున్న పార్టీ నాయకులు



వంగర: ఎం.సీతారాంపురంలో ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న ఎంపీపీ సురేష్‌ముఖర్జీ, మండల జేసీఎస్ కన్వీనర్ ఉమామహేశ్వరరావు



రేగిడి: బాలకవివలసలో వైఎస్సార్ సీపీ నేతల ఎన్నికల ప్రచారంలో ఫ్యాన్ గుర్తుకే తమ ఓటు అని నినదిస్తున్న గ్రామస్తులు

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధిలోని కొత్తవలస గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక అదృశ్యంపై సోమవారం కేసు నమోదు చేశామని హెచ్‌సీ ఎస్.చంద్రినాయుడు తెలిపారు. ఈ నెల 5వ తేదీ సాయంత్రం నుంచి కనిపించడం లేదని, అన్నిచోట్ల వెతికినా ప్రయోజనంలేకపోయిందని బాలిక తల్లి ఫిర్యాదు చేసిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నామన్నారు.